ఆవరణ వ్యవస్థ, సమతుల్యత

1. మొక్కలు పెరిగేందుకు ఉపయోగపడే మంచి పైమట్టిని _____అంటారు.
2. వాన నీళ్ల మీద ఆధారపడి వ్యవసాయం చేసే ప్రదేశాల్లో _____ ఒక్కటే మార్గం.
3. ఎత్తైన ప్రాంతంలో ఒక చోట కురిసిన వాన నీళ్లని పల్లపు ప్రదేశానికి మళ్లించి ఒక చోట చేర్చడమే _____.
4. కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకునే కార్బన్ సింక్స్‌గా _____ ఉపయోగపడతాయి.
5. ఒక నిర్దిష్ట ప్రదేశంలో ఎంత వాన పడుతుందో దానిని _____ కొలవాలి.
6. భూమి మీద _____ శాతం సముద్ర జలాలే.
7. సముద్ర జలాల్లో _____ శాతం ఉప్పు లవణాలుంటాయి.
8. సముద్ర తీర ప్రాంతాల్లో పెరిగే అడవుల్ని _____ లేదా _____ అంటాం.
9. సముద్ర ప్రవాళాలు _____ తో తయారవుతాయి.
10. _____ అతి పురాతనమైన అతి పెద్ద నీటి ఆవరణ వ్యవస్థ.
11. సముద్రంలో _____ లోతున చీకటిగా ఉంటుంది.
12. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల్లో అతి పురాతన జాతులు_____.
13. _____వల్ల ప్రవాళాల్లో ఉన్న పాలిప్‌లు నశించి ప్రవాళాలు రంగుల్ని కోల్పోయి అంద విహీనమవుతాయి.
14. మట్టినీరు ఎరుపు లిట్మస్‌ను నీలి రంగులోకి మారిస్తే ఆ మట్టిలో_____ ఉన్నట్లు.
15. మట్టి నీరు నీలి లిట్మస్‌ను ఎరుపు రంగులోకి మారిస్తే ఆ మట్టిలో_____ఉన్నట్లు.
16. చీడ పురుగులను తినే బ్యాక్టీరియాకు ఉదాహరణ _____ , _____.
17. _____బయో ఫెర్టిలైజర్ కాయ ధాన్యాలకు సంబంధించిన మొక్కలకు పోషకాలు అందిస్తాయి.
18. అజోస్పైరిల్లం, అజటో బాక్టర్, అజొల్లా _____మొక్కలకు పోషకాలను అందిస్తాయి.
19. థయోబెసిల్లస్, బాసిల్లస్, అస్పర్జిల్లస్, నైట్రోజన్‌లు మొక్కలకు కావలసిన _____ను పోషకాల రూపంలో అందిస్తాయి.
20. పశుగ్రాసం కోసం రకరకాల గడ్డి జాతుల్ని పెంచే పద్ధతిని_____అంటారు.
21. గట్ల వెంబడి రకరకాల చెట్లు పెంచే పద్ధతి పేరు_____.
22. మనం ఉండే ప్రాంతంలో ఖాళీ స్థలాల్లో పెంచే అడవులను_____అంటారు.
23. మొక్కలు, జంతువులు అవి సహజంగా బతికే చోటు కాకుండా, కృత్రిమంగా అటువంటి ప్రదేశాల్లో సంరక్షించే విధానాన్ని_____అంటారు.
24. మొక్కలు, జంతువులు అవి సహజంగా బతికే చోటనే సంరక్షించే విధానాన్ని _____ అంటారు.
25. _____పక్షి మాంసం కోసం విపరీతంగా చంపి తినడంతో ఆ పక్షి జాతి పూర్తిగా

అంతరించిపోయింది.

26. ఇతర ప్రాంతంలో ఉన్న మొక్కల్లో, జంతువుల్లో ఉన్న అత్యంత ఉపయోగకరమైన జన్యువుల్ని, జీవ రసాయనాల్ని వెతికి వాటి మీద ఆధిపత్యాన్ని దొంగచాటుగా దక్కించుకోవడమే _____.
27. వన్యప్రాణి సంరక్షణ చట్టం_____ సంవత్సరంలో రూపొందించారు.
28. బయోటెక్నాలజీ పదాన్ని మొదటిసారిగా _____ ఉపయోగించారు.

జవాబులు

1. మృత్తిక; 2. వాటర్‌షెడ్; 3. వాటర్‌షెడ్; 4. గడ్డి నేలలు; 5. రెయిన్‌గేజ్; 6. 70; 7. 3.5; 8. మడ అడవులు (లేదా) మ్యాంగ్రూవ్స్; 9. కాల్షియం కార్బొ నేట్; 10. సముద్రాలు; 11. 200 మీటర్లు; 12. సముద్ర ప్రవాళాలు; 13. గ్లోబల్ వార్మింగ్; 14. క్షారత్వం; 15. ఆమ్లత్వం; 16. బెసిల్లస్ తురింజియెన్‌సిస్, బ్యువెరియా బాసియానో; 17. రైజోబియా, బ్రూడీ రైజోబియం; 18. తృణ ధాన్యాలు; 19. ఫాస్పరస్; 20. ఆగ్రో ఫారెస్ట్రీ; 21. వ్యవసాయాధారిత అడవులు; 22. సామాజిక అడవులు; 23. ఎక్సిటు సంరక్షణ; 24. ఇన్సిటు సంరక్షణ; 25. డోడో; 26. బయో పైరసీ; 27. 1972; 28. కారక ఎరికె.